# ఆకట్టుకున్న తానా ఉత్సవాలు

## చంద్రగిరి కోటలో తానా 'తెలుగు వైభవం'

- రెండురోజుల పాటు సాంస్కృతిక కార్యక్రమాలు

చంద్రగిరి (చిత్తూరు) న్యూస్‌లైన్: తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా(తానా) చైతన్య స్రవంతి ఆధ్వర్యంలో 'తెలుగు వైభవం ఉత్సవాలు' తిరుపతి సమీపంలోని చంద్రగిరి రాయలవారి కోటలో ప్రారంభమయ్యాయి. రెండురోజుల పాటు నిర్వహిస్తున్న ఈ ఉత్సవాలను బుధవారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి జానారెడ్డి, ఖనిజ, భూగర్భ వనరుల శాఖ మంత్రి గల్లా అరుణకుమారి ప్రారంభించారు. ముఖ్యఅతిథి జానారెడ్డి మాట్లాడుతూ, దేశ, విదేశాల్లో మన సంస్కృతి, సంప్రదాయాలను చాటి చెప్పేందుకు తానా ముందుకు రావడం సంతోషమన్నారు. శ్రీకృష్ణదేవరాయలను స్మరించుకుంటూ ఈ ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. శ్రీకృష్ణదేవరాయలు చక్రవర్తిగానే కాక, సాహితీవేత్తగా కూడా తెలుగు జాతికి మహోన్నతసేవలు అందించారని కొనియాడారు. మంత్రి గల్లా అరుణ మాట్లాడుతూ, భవిష్యత్‌లో తానా నిర్వహించే అన్ని సాంస్కృతిక కార్యక్రమాలకు చంద్రగిరి కోటను ఒక వేదికగా చేసుకోవాలని కోరారు. తానా అధ్యక్షుడు జయరాం కోమటి మాట్లాడుతూ, భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణతో పాటు,



చంద్రగిరి కోటలో తానా ఉత్సవాలను ప్రారంభిస్తున్న మంత్రులు జానారెడ్డి, గల్లా అరుణకుమారి, తానా అధ్యక్షుడు జయరాం కోమటి తదితరులు

మరుగున పడిన కళాకారులను వెలుగులోకి తీసుకొచ్చేందుకు తానా చైతన్య స్రవంతి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త సాంస్కృతిక ఉత్సవాల నిర్వహణకు పూనుకున్నామని, ఇందులో భాగంగా తొలుత చంద్రగిరి నుంచి శ్రీకారం చుట్టామన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

తిరుపతి | గురువారం 23 డిసెంబర్ 2010



తానా ఉత్సవాలను ప్రారంభిస్తున్న మంత్రులు అరుణకుమారి, జానారెడ్డి

## తెలుగు సంస్కృతి పరిరక్షణలో
# తానా కృషి అభినందనీయం

### తానా ఉత్సవాల ప్రారంభోత్సవంలో మంత్రి జానారెడ్డి

చంద్రగిరి, డిసెంబర్ 22 (ఆన్‌లైన్): తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాలు, జా నపద కళారూపాల పరిరక్షణకు తెలుగు అసోషియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (తానా) కృ షి అభినందనీయమని పంచాయతీరాజ్ శాఖ మంత్రి జానారెడ్డి కొనియాడారు. తానా చైతన్య స్రవంతి ప్రాంతీయ ఉత్సవాల్లో భాగంగా బుధవారం చంద్రగిరి కోటలో వేడుకలను ఉక్కు, గనులశాఖ మంత్రి గల్లా అరుణకుమారితో కలసి ఆయన ప్రారంభించారు. శ్రీకృష్ణదేవరాయలు పాలించిన చంద్రగిరి కోటలో ఇలాంటి ఉత్సవాలు నిర్వహించడం ముదావహమన్నారు. అరుణకుమారి మాట్లాడుతూ... నాడు రాయలు సంరక్షించిన జానపద కళారూపాల పరిరక్షణకు కృషిచేస్తున్న తానా సభ్యులు ఆయనకు నిజమైన వా రసులని ప్రశంసించారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 15నుంచి నిర్వహించనున్న 'వందేళ్ల చి త్తూరు జిల్లా' ఉత్సవాలకు ప్రభుత్వం తరపున వారిని ఆహ్వానిస్తున్నామన్నారు. తానా అధ్యక్షుడు జయరాం కోమటి మాట్లాడుతూ... ఈ కార్యక్రమాల నిర్వహణకు సహకరించిన మంత్రి అరుణకు కృతజ్ఞతలు తెలిపారు. అంతకు ముందు మూలస్థాన ఎల్లమ్మ ఆలయంలో పూజలు చేసి, వీరంతా ర్యాలీగా చంద్రగిరి కోటకు చేరుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా తప్పెటగుళ్ల ప్రదర్శన ఆహూతులను అలరించింది.